వానాకాలం సాగు ప్రశ్నార్థకం!

- ఎత్తిపోతల పథకం కింద సాగునీరందని దుస్థితి
- మరమ్మతులకు గురైన రెండు మోటార్లు

నిడమనూరు : వానాకాలం సీజన్‌కు సంబంధించి సాగునీరు అందే పరిస్థితులు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నిడమనూరు మండలంలోని వేంపాడు గ్రామ శివారు, సాగర్ ఎడమకాల్వ 32.5 కిలోమీటరు వద్ద ఉన్న ఆర్–3 ఎత్తిపోతల పథకాల కింద ఇటీవల రెండు మోటార్లు కాలిపోయాయి. దీంతో వేంపాడు, వెంగన్నగూడెం, పార్వతీపురం(రామాపురం పైన) గ్రామ శివారులోని దాదాపు 1450 ఎకరాల్లో రైతులు అయోమయ పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఒక మోటారుకు మరమ్మతులు చేసి, నీటి విడుదల చేసినప్పటికీ ఆ మోటారు కూడా మళ్లీ కాలిపోయింది. అధికారుల దృష్టికి తీసుకెళ్తే మోటార్లు, ఎత్తిపోతల



మరమ్మతులకు గురైన మోటార్లు

పథకంలో చేపట్టాల్సిన పలు పనులు ప్రతిపాదనలు పంపినప్పటికీ నిధులు మంజూరు కాలేదని చెబుతున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఎత్తిపోతల పథకం ఎల్–2 పథకంలో నిడమనూరు, చింతగూడెం, పాలెం గ్రామశివారులోని 1830 ఎకరాలు సాగవుతుండగా, గత ఏడాది ఇన్‌లెట్ వాల్ కూలిపోయింది. ఇంతవరకు మరమ్మతులు చేపట్టలేదని రైతులు పేర్కొంటున్నారు.

తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

ఎత్తిపోతల పథకం ఆర్–3కి మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలి. ఇప్పటికే వానకాలం సాగుకు నారుమడులు కూడా పోసుకున్నాం. రైతులను కాపాడాలని కోరారు.

– పంతులు తుకారం, రైతు

సాగు నీరందించాలి

ఎత్తిపోతల పథకం ఆర్–3 కింద ఇటీవల వర్షాలకు, తాత్కలికంగా ఒక మోటారుకు మరమ్మతులు చేసి, వానకాలం సాగుకు సన్నద్ధం కాగా, ఆ మోటారు కూడా కాలిపోయింది. ఎన్ఎస్పీ అధికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేసి సాగునీరందించాలి

– గూడపూరి గోవిందు, వెంగన్నగూడెం

ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

వేములపల్లి: గణేష్ నిమజ్జన వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలోని సాగర్ ఎడమకాల్వ వద్ద నిమజ్జన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య తదితర శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జన సమయంలో భక్తులు కాల్వలోకి వెళ్లకుండా చూడాలని, ఇరువైపులా బారికేడ్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నార్కట్‌పల్లి– అద్దంకి రహదారిపై



నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

వచ్చే వాహనదారులకు సైతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ హేమలత, ఎస్ఐ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సుచరిత, ఆర్ఐ మహేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, శైలజ ఉన్నారు.

టెయిల్‌పాండ్ నుంచి దిగువకు నీటి విడుదల

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లిలోని టెయిల్ పాండ్ ప్రాజెక్టు నుంచి దిగువకు అధికారులు నీటిని విడుదల చేశారు. ఆదివారం నాగార్జునసాగర్ జలాశయం నుంచి 2, 98, 876 క్యూసెక్కుల నీరు టెయిల్‌పాండ్‌కు చేరుతుండగా దిగువకు 19 గేట్ల ద్వారా 2,32,037 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు.

క్లుప్తంగా

మిర్యాలగూడ వన్‌టౌన్ సీఐ బదిలీ

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ వన్ టౌన్ సీఐ మోతీరామ్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నల్లగొండ సీసీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న నాగభూషణంను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

రాములునాయక్ మృతి తీరని లోటు



రాములునాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

దేవరకొండ: దేవరకొండ పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రాములునాయక్ మృతి వైద్యరంగానికి తీరని లోటని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని రాములునాయక్ నివాసంలో ఆయన మృతదేహానికి గుత్తా సుఖేందర్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్, పున్న వెంకటేశ్వర్లు, నల్లగాసు జాన్‌యాదవ్, కృష్ణయ్య, యుగేందర్‌రెడ్డి తదితరులున్నారు.

నిరుపేదలకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న శ్రీనివాస్ రెడ్డి

త్రిపురారం : మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన 93 మంది నిరుపేదలకు ఆదివారం రఘువీర్ యువసేన ఆధ్వర్యంలో అల్వాల జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఉమ్మడి శ్రీనివాస్‌రెడ్డి రూ. 4,65,000 ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో నిరుపేదలను గుర్తించి ప్రతి నెల రూ.వెయ్యి చొప్పున అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో గజ్జల సైదిరెడ్డి, వేముల నాగయ్య, గున్‌రెడ్డి వెంకట్ రెడ్డి, వంగాల తిరుమల రెడ్డి, నల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కుందనపల్లి వెంకటయ్య, సందీప్, తన్వీర్, సుమన్, మలిగిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ: కబ్జాదారుల ఆక్రమణ నుంచి తమ భూమిని కాపాడి న్యాయం చేయాలని అబ్దుల్ ముబీన్, హాజీ, మోబిన్, రహీం, జబ్బార్, సత్తార్, రఫీ, కలీం, మతిన్, ముఖిస్‌ముజ్జు కోరారు. ఆదివారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. తమ తండ్రి అబ్దుల్ మజీద్ తమ బాబాయ్ మహ్మద్ హుస్సేన్ పేరు మీద రెడ్డికాలనీలోని భాగ్యలక్ష్మీ రైస్ మిల్లు వెనుక సర్వే నెం.741లో 1978లో రెవెన్యూ రికార్డు ప్రకారం 2.13ఎకరాల భూమి ఉండగా ఆ భూమిని పాలేటి నాగభూషణమ్మ నుంచి తమ తండ్రి మజీద్, బాబాయి హుస్సేన్ పేరు మీద రిజిస్టర్ అయి ఉందన్నారు. 1995లో ఈ భూమిని ప్లాట్లు చేసి అమ్మడం జరిగిందని, కొంత భూమిని అమ్మకుండా వదిలేయగా దానిని కొంత మంది కబ్జాదారులు ఆక్రమించారని తెలిపారు. సలీం అనే వ్యక్తి, అతడి సోదరుడు రహీం, బంధువులు రిజ్వాన్, విక్రమ్‌లు 22 గుంటల భూమిని రూ.5లక్షలకు కొనుగోలు చేసినట్లు నకిలీ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆక్రమించుకుంటున్నారని వాపోయారు. ఈ ఘటనపై ఏడాది క్రితం పోలీస్‌స్టేషన్, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుందని, ఇప్పుడు ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తున్నారని, అడ్డుకుంటే బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

యూరియా కోసం పడిగాపులు

నిడమనూరు : యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఆధార్‌కు రెండు యూరియా బస్తాల చొప్పున పంపిణీ చేస్తుండడంతో ఆధార్ కార్డుతో కుటుంబ సభ్యులందరూ యూరియా కోసం ఉదయం 5 గంటల నుంచే క్యూ లైన్‌లో నిల్చోవాల్సి వస్తోంది. ఆదివారం నిడమనూరు సహకార సంఘానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న వివిధ గ్రామాల రైతులు తమ కుటుంబమంతా ఆధార్ కార్డులతో యూరియా కోసం వచ్చారు. అదే విధంగా రెండు రోజుల క్రితం యూరియా కోసం వచ్చిన రైతులకు టోకెన్లు ఇవ్వగా.. వారు కూడా ఆదివారం అక్కడకి చేరుకున్నారు. అందరికీ ఒకే క్యూ లైన్ ఏర్పాటు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. సహకార సంఘానికి ఉదయం ఏడు గంటలకు రెండు లారీల్లో 31 టన్నుల యూరియా



యూరియా కోసం సహకార సంఘం వద్ద రైతులు

రాగా.. 331 మంది రైతులకు పంపిణీ చేశారు. అయితే ఆధార్ కార్డు ద్వారా వేలి ముద్రలు తీసుకొని రశీదు ఇస్తే మరో కౌంటరులో డబ్బులు చెల్లించి, రశీదు తీసుకొని పక్కనే ఉన్న గోదాము వద్ద మరోసారి క్యూలైన్‌లో ఉంటే యూరియా ఇస్తున్నారని, ఇలా మూడు పర్యాయాలు క్యూలైన్‌లో ఉండాల్సి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం

మిర్యాలగూడ టౌన్ : బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న రాహుల్‌గాంధీ యాత్రలో రాహుల్ గాంధీతో పాటు మహ్మద్ రిజ్వీల్‌లు భారత ప్రధాని మోదీ తల్లిని దూషించడాన్ని నిరసిస్తూ ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. వారిని టూ టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బీజేపీ, పోలీసుల మధ్యతోపులాట జరిగింది. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బంటు గిరి, పెద్దబోయిన వెంకటరమణ, మూల రాజిరెడ్డి, మల్లేష్, రేపాల పురుషోత్తంరెడ్డి, కనపర్తి సత్యప్రసాద్, బాషా, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరి శ్యాం, శ్రీకాంత్, మండల సోములు, ఉబ్బపల్లి నంద, నాగరాజు, రవీచంద్ర, రామ్‌చరణ్, కంచుకొమ్ముల వేణు తదితరులున్నారు.

రాహుల్ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

దేవరకొండ: బిహార్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రలో ప్రధాని నరేంద్రమోదీ తల్లిని రాహుల్‌గాంధీ అసభ్య పదజాలంతో దూషించడా



మిర్యాలగూడలోని రాజీవ్ చౌక్ వద్ద రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నేతలు

న్ని నిరసిస్తూ ఆదివారం దేవరకొండ మండలం గిరిజానగర్ తండా వద్ద జాతీయ రహదారిపై బీజేపీ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నేనావత్ రామునాయక్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుండాల అంజయ్య, ఛండీశ్వర్, వడ్త్య రవీందర్, నేనావత్ దశరథ, శంకర్, గణేష్, లచ్చిరాం తదితరులున్నారు.



దేవరకొండ: రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

కాంగ్రెస్ కుట్ర రాజకీయాలు మానుకోవాలి

వేములపల్లి: కాంగ్రెస్ పార్టీ బీజేపీపై చేస్తున్న కుట్ర రాజకీయాలను మానుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పెదమాం భరత్ అన్నారు. ఇటీవల బిహార్‌లో రాహుల్‌గాంధీ ప్రధాని మోదీపై, ఆయన తల్లిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం వేములపల్లి మండల కేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో చిర్ర సాంబమూర్తి, చల్లమల్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణ, పెదమాం వెంకన్న, బొల్లెద్దు లవయ్య, శోభన్‌బాబు, ఉపేందర్, రాంరెడ్డి, వెంకటయ్య, మహేష్, అనిల్‌కుమార్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు



మాట్లాడుతున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్

హాలియా : ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉపాధి కల్పన శిక్షణ తరగతుల ద్వారా దివ్యాంగులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని హైకోర్టు న్యాయవాది, ఏకే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్‌కుమార్ అన్నారు. ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హాలియా పట్టణంలోని శ్రీశ్లోక స్కూల్‌లో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్, ఉపాధి కల్పన శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే కంప్యూటర్, ఉపాధి కల్పన శిక్షణ కేంద్రం దివ్యాంగులకు ఒక వరం లాంటిదన్నారు. గెస్ట్ స్పీకర్, విద్యాధన్ ఫౌండేషన్ చైర్మన్, ఫిక్టివ్ కంపెనీ ఆపరేషన్స్ హెడ్ ఈదర ప్రసన్న మాట్లాడుతూ.. ఏకే ఫౌండేషన్ ద్వారా యువతకి, నిరుపేద విద్యార్థులకు గత 15 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యాధన్ ఫౌండేషన్ ద్వారా ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైన మడుపు మధుకి మొదటి నెల జీతం అనిల్‌కుమార్ చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో అమీర్ అలీ, దాత్రి ట్రాన్స్‌ఫర్డ్ ఎండీ రవి, పులి శ్రీకాంత్, గంగుల అంజి యాదవ్, మన్నెం కోటి, శేఖర్ గౌడ్, గంగుల లింగస్వామి యాదవ్, బొమ్మిశెట్టి రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

మిర్యాలగూడ టౌన్ : ఎరుకల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, జాతీయ నాయకుడు కండెల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని సుందర్‌నగర్‌లో ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంఘం జెండా ఎగురవేసి మాట్లాడారు. ఎరుకలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిపోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఎరుకలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని,



పోరాట సమితి జెండా ఆవిష్కరిస్తున్న అంజయ్య

నామినేటెడ్ పోస్టుల్లో ఎరుకలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, వెంకన్న, రవి, వాసు, శ్రీను, వెంకన్న, కలీమ్, వెంకన్న, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హెచ్‌ఎంకు సన్మానం

గుర్రంపోడు : మండలంలోని పిట్టలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నకిరేకంటి యాదయ్య ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం పీఆర్‌టీయూ సంఘానికి సేవలందించాలని కోరారు. యాదయ్య దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, సభాధ్యక్షుడు కత్తి యాదగిరిరెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల జాన్‌రెడ్డి, పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు సుంకరి భిక్షంగౌడ్, సునీల్‌కుమార్, కృష్ణారెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్‌మొయినొద్దీన్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



హెచ్‌ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వెంకన్నయాదవ్‌కు సన్మానం



సర్నాల వెంకన్నయాదవ్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, భగత్‌కుమార్

మిర్యాలగూడ: బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సర్నాల వెంకన్నయాదవ్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలో ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, నోముల భగత్‌కుమార్, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర గొర్రెలు మేకల పెంపకందారుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ఆయనను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వెంకన్నయాదవ్ 20 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఎంతో మంది విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్ది వారి ఉన్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో గుడిపాటి కోటయ్య, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, గంగుల భిక్షం, పులిపాటి సత్యనారాయణ, రామనర్సయ్య, అశోక్, దారం మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

గణేష్ మార్కెట్లో చండీయాగం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గణేష్ మార్కెట్‌లో ఉన్న శ్రీవిఘ్నేశ్వర దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విఘ్నేశ్వర దేవాలయం కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు పోలిశెట్టి యాదగిరి, కొంక గిరి, శ్రీనివాస్, గుండా శ్రీనివాస్, కాశీ, అరవింద్, రామలింగం తదితరులున్నారు. అదేవిధంగా పట్టణంలోని హౌజింగ్‌బోర్డు విద్యానగర్ సబ్ జైలు రోడ్డులో గల వాటర్ ప్లాంట్ వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద హోమం నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలలో మార్కండేయ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పత్తిపాటి నవాబు, చెనగాని యాదగిరి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి



హోమంలో పాల్గొన్న దంపతులు

బాలు, మార్కండేయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులున్నారు. కృష్ణ మానస కాలనీలో గల శివాజీనగర్‌లో హరివిల్లు అపార్ట్‌మెంటులో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 25వ వార్డు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ గోదాల జానకిరాంరెడ్డి, రాథోడ్, దీప, సైదిరెడ్డి, శంకర్, రమేష్, యశ్వంత్, శ్రీకాంత్, సాయి, వంశీ, చరణ్, లోకేష్ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

హాలియా : ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హాలియా పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

దూల్యానాయక్ మృతి బాధాకరం

చందంపేట : చందంపేట మండలంలోని బండమీదితండాకు చెందిన రిటైర్డ్ ఎస్ఐ దూల్యానాయక్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం గ్రామంలో దూల్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కేతావత్ శంకర్ నాయక్, సత్యనారాయణగౌడ్, మోహన్‌కృష్ణ, చంద్రమౌళి, రమేష్‌నాయక్, శోభన్ తదితరులున్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

హాలియా : స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాడి రాజు అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ సాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ఎన్నికైన సందర్భంగా జాడి రాజును సాగర్ నియోజకవర్గ కమిటీ సభ్యులు సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రావులపాటి రవిశంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు శేఖర్, సోయల్, నియోజకవర్గ అధ్యక్షులు శివ, సైదులు, కిరణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌కు పర్యాటకుల తాకిడి



నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి 26 గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుండడంతో సాగర్ అందాలను తిలకించేందుకు ఆదివారం పర్యాటకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కొంత మంది వినాయకులను నిమజ్జనం చేసేందుకు కూడా సాగర్‌కు వచ్చారు. లాంచీస్టేషన్, నాగార్జున కొండ, బుద్ధవనం, అనుపు, ఎత్తిపోతల తదితర ప్రాంతాల్లో పర్యాటకులు ఎక్కువగా కనిపించారు.

గణపయ్యకు పూజలు



మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని చిల్లాపురం రోడ్డులో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు



మిర్యాలగూడ: వైదేహి టౌన్‌షిప్‌లో వినాయక మండపం వద్ద పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మాడుగులపల్లి: గణేష్ ఉత్సవాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డిని సన్మానిస్తున్న చెర్వుపల్లి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు



హాలియాలోని వీవీనగర్‌లో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



త్రిపురారం : త్రిపురారం మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో గణేష్ మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు



నిడమనూరు : సమభావన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న మహిళలు



మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలో గణేష్ శోభాయాత్ర



హాలియా : ఆరుషి గేటెడ్ కమ్యూనిటీలో వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న సీఐ సతీష్‌రెడ్డి- కమల, హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్- నవ్య, పెద్దవూర ఎస్ఐ ప్రసాద్- దీప్తి దంపతులు